క్లుప్తంగా

శాకాంబరీ అవతారంలో విజయదుర్గాదేవి



శాకాంబరీదేవి అలంకరణలో దుర్గమ్మ

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో విజయదుర్గాదేవి అమ్మవారు శుక్రవారం శాకాంబరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు మోలుగు శ్రీనివాసచార్యులు వేద మంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేం చేసి శాకాంబరీ దేవిగా అలంకరించారు. భక్తులు దర్శించుకున్నారు.

నడిగూడెం తహసీల్దార్‌గా రామకృష్ణారెడ్డి



రామకృష్ణారెడ్డి

నడిగూడెం : నడిగూడెం తహసీల్దార్‌గా రామకృష్ణారెడ్డి శుక్రవారం విధుల్లో చేరారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై వచ్చి నడిగూడెం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సరిత మునగాలకు బదిలీపై వెళ్లారు.

మునగాల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా సరిత



సరిత

మునగాల : మునగాల మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా వి.సరిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నడిగూడెం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా, కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వర్తించిన జి.చంద్రశేఖర్ ఇక్కడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా రెండు నెలలుగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన తిరిగి ఆర్డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లాడు.

యూరియా కొరత



సహకార సంఘం వద్ద క్యూలైన్‌లో రైతులు

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సహకార సంఘానికి ప్రభుత్వం చాలీచాలని యూరియాను సరఫరా చేసింది. దీంతో చిన్న, సన్నకారు రైతులకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. మిగతా రైతులకు యూరియా అందక వెనుదిరిగి వెళ్లిపోయారు. అధికారులు స్పందించి గ్రామానికి కావాల్సిన యూరియాను సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

మేళ్లచెరువు : మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని ఫారెస్టు భూములను వేపలమాధవరం గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి సాగుచేసుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన రైతులు, జీవాల పెంపకందారులు శుక్రవారం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సత్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆక్రమించిన భూములవైపు పశువులు, గొర్రెలను మేత కోసం రానివ్వడం లేదని, దీంతో మేతకు కరువు ఏర్పడిందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ సైదులు యాదవ్, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి సూర్యాపేటకు చెందిన వందనపు పద్మ జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో రూ.25,326 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ భవరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకన్న, వందనపు సూరిబాబు, చెన్నూరు బాబు, బుస్సా మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, అప్పారావు, మోహన్‌రావు, దయాకర్, ఎస్‌ఎన్.మూర్తి, ఉపేందర్, మోహన్ పాల్గొన్నారు.

సిరిపురం మాజీ సర్పంచ్ అప్పారావు మృతి

నడిగూడెం : మండలంలోని సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ వెంపటి అప్పారావు (80) గత కొంత కాలంగా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అప్పారావు.. 1995కు ముందు సీపీఎం నుంచి ఒకసారి సర్పంచ్‌గా, ఆ తర్వాత ఏకగ్రీవంగా రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే గ్రామీణ రోడ్ల అభివృద్ధి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

చిలుకూరు : కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ – జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరులోని జానకీనగర్ స్టేజీ నుంచి జానకీనగర్ వరకు సీడీఆర్ నిధులు రూ.1.08 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం చెన్నారిగూడెం నుంచి మెయిన్ కెనాల్ వరకు సీడీఆర్ నిధులు రూ. 1.53 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు పనులకు చెన్నారిగూడెంలో, నారాయణపురం నుంచి తొగర్రాయి వరకు సీడీఆర్ నిధులు రూ. 2.64 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు పనులకు నారాయణపురంలో ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

కోదాడ : పేదలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మిషన్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలను రూ.26 కోట్లతో 100 పడకల స్థాయికి పెంచుతున్నామన్నారు. భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, కేఎల్ఎన్ ప్రసాద్, కమదనం చందర్‌రావు, సూపరింటెండెంట్ దశరథనాయక్, వైద్యులు, సిబ్బంది, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి

మునగాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే ఎస్.పద్మావతి అధికారులకు సూచించారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆమె మొక్క నాటారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ కుంటల రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీఓ నరేష్, ఏపీఓ శైలజ, డీఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ జయమనోహరి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్, ఉపాధి హామీ టీఏ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, కోదాడ మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.



చిలుకూరులో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

మోతె : మోతె మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మండలంలోని నామవరం నుంచి సీతానగరం వరకు సీఆర్ఆర్ నిధులలు రూ. 4 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య, ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, లింగయ్య, ఎలుగు వీరన్న, శ్రీనివాస్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

అనంతగిరి : మండలంలోని గోండ్రియాలలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం భవనం ప్రాంగణంలో మొక్క నాటారు. ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ కె.హిమబిందు, పీఆర్ ఏఈ సాయి, కార్యదర్శి వీర ప్రభాకర్, ముస్కు శ్రీనివాసరెడ్డి, కొండపల్లి వాసు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కోదాడ : ప్రభుత్వ వైద్యశాలలో సిటీ స్కాన్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడిగూడెం : నడిగూడెం మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం నుంచి కాగితరామచంద్రాపురం వరకు రూ.3.20 కోట్లతో బీటీ రోడ్డు, చెన్నకేశ్వాపురం నుంచి వల్లాపురం వరకు రూ. 2 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నారాయణపురంలో ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యమున మృతికి ఎమ్మెల్యే సంతాపం

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లికి చెందిన బడేటి యమున (28) అనారోగ్యంతో శుక్రవారం అకాలంగా మృతి చెందారు. ఎమ్మెల్యే పద్మావతి.. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె వెంట కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరపతమ్మ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సీఐ చరమందరాజుకు రివార్డు

హుజూర్‌నగర్ : పెరోల్‌పై బయటకు వచ్చి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తిని సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్ట్ చేసిన హుజూర్‌నగర్ సీఐ చరమందరాజుకు శుక్రవారం జిల్లా ఎస్పీ నర్సింహ క్యాష్ రివార్డు అందజేశారు. మఠంపల్లి మండలంలో మర్డర్ కేసులో జైలుకు వెళ్లిన తిరుపతి అనే వ్యక్తి 2019లో పెరోల్‌పై బయటికి వచ్చి అప్పటి నుంచి తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. 2024లో జైలు అధికారులు మఠంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గుంటూరులో ఉన్న సదరు వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతనిని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ చరమందరాజు, మఠంపల్లి ఎస్ఐ బాబు, కానిస్టేబుళ్లు రామారావు, శంబయ్యలను ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డును అందజేశారు.



సీఐ చరమందరాజుకు క్యాష్ రివార్డు అందజేస్తున్న ఎస్పీ నర్సింహ

ఆపరేషన్ కగార్‌ను ఆపాలి



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడ : ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 24న హనుమకొండలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోయే సభను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. శుక్రవారం కోదాడలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో సభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర నాయకుడు మొగిలిచర్ల అంజయ్య, ప్రజావేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, ఎస్‌కె. నయీం, ముత్యాలు, పంది తిరపతయ్య, ఎస్ఎస్.రావు, మామిడి రామారావు, అంజన్‌గౌడ్, కర్ల సందర్‌బాబు, నరసింహారావు, చలిగంటి రామారావు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చిలుకూరు : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు కావొస్తున్నా నేటికీ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జె.నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, మండల కమిటీ సభ్యులు బత్తిని వెంకటయ్య, లింగయ్య, వీరమల్లయ్య పాల్గొన్నారు.

రామాలయంలో వరలక్ష్మి వ్రతం

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో గల శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి రమేష్, ఆలయ ప్రధాన అర్చకుడు వేదాంతం చక్రధరాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై అవగాహన

కోదాడరూరల్ : నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా స్టాక్‌ను ఆమె పరిశీలించి నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులు ఎకరానికి అర లీటరు నానో యూరియాను అన్ని రకాల పురుగు మందులతో కలిపి స్ప్రే చేసుకోవచ్చని సూచించారు. అదే విధంగా డివిజన్‌లోని అన్ని పీఏసీఎస్ గోదాములలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఎంఏఓ పాలెం రజిని, సురేందర్‌రెడ్డి, ఉపేందర్, రవి, ఏసు, జానిమియా ఉన్నారు.

నానో యూరియాతో ఖర్చు తక్కువ

నడిగూడెం : నానో యూరియాతో ఖర్చు తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి రాయపు దేవప్రసాద్ తెలిపారు. శుక్రవారం నడిగూడెం రైతు వేదికలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా వాడకం, డ్రోన్‌లతో మందుల పిచికారీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం డ్రోన్ యంత్రం ద్వారా పొలంలో నేరుగా పురుగు మందులు పిచికారీ చేయడంపై ప్రయోగాత్మకంగా రైతులకు చూపించారు. కోరమాండల్ కంపెనీ అగ్రానమిస్ట్ ప్రసాద్, ప్రతినిధులు తిరుమల్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, ఏఈఓలు పిచ్చయ్య, ఉప్పయ్య, రేణుక, గాయత్రి, రైతులు పాల్గొన్నారు.



నడిగూడెం : డ్రోన్ యంత్రంతో మందుల పిచికారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్



కోదాడరూరల్ : మార్వాడీ గోబ్యాక్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వ్యాపార సంఘాల నాయకులు

హుజూర్‌నగర్ : మార్వాడీలు నకిలీ వస్తువులు అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలోని ఎలక్ట్రికల్, శానిటరీ, టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజూర్‌నగర్‌లో బంద్ నిర్వహించారు. ఆయా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : నకిలీ వస్తువులు విక్రయిస్తున్న మర్వాడీలపై చర్యలు తీసుకోవాలని వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్లచెర్వు కిషోర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో మార్వాడీ గోబ్యాక్ నినాదంతో నిర్వహించిన కోదాడ వ్యాపార సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడలో మార్వాడీలు పలు రకాల షాపులను ప్రారంభించి నాణ్యతలేని వస్తువులను తక్కువరేటుకు విక్రయిస్తూ స్థానికుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, కొత్తా శ్రీనివాస్, చల్ల విజయశేఖర్, పిల్లుట్ల శ్రీనివాస్, రేవూరి వెంకటాచారి వర్తక, పలు వ్యాపార సంఘాల నాయకులు ఉన్నారు.

మర్వాడీల అరచకాలు అరికట్టాలి

మేళ్లచెరువు : మార్వాడీల అరాచకాలు అరికట్టాలని కోరుతూ శుక్రవారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై స్థానిక వ్యాపారులు ఆందోళన చేశారు. దుకాణాదారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

అనంతగిరి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్కా సోమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల రెండవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నూకల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా మాదాసు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మాదాసు సంగయ్య, సహాయ కార్యదర్శిగా మాదాసు శ్రీను, సభ్యులుగా మట్టపల్లి ఉపేందర్, చల్లా కనకయ్య, కొత్తపల్లి అబ్రెల్లి, వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గుండు ఉపేందర్‌గౌడ్, దార్ల గురవయ్య, మాదాసు నాగయ్య, సురేష్, బ్రహ్మచారి, గోపి, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, ఉపేందర్, సత్యనారాయణ, పాపయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : తుంగతుర్తిలో సెప్టెంబర్ 1న నిర్వహించబోయే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వర్‌రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మహాసభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రామకృష్ణ, సుధాకర్, గురుస్వామి, వెంకటమ్మ, కళ్యాణి, శాంతి తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి ముస్తఫా కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు జానీపాషా, శాంతయ్య, నారాయణ, వెంకట్‌నర్సు, మల్లేష్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలి

చిలుకూరు : రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. శుక్రవారం చిలుకూరులోని పీఏసీ ఎస్ గోదాములో యూరియా స్టాక్‌ను వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్, వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

'ఆత్మీయ భరోసా అమలెప్పుడు'

హుజూర్‌నగర్ : భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎప్పుడు అమలు చేస్తారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.హుస్సేన్ ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని అమరవరంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సైదా, లింగమ్మ, భద్రమ్మ, గోవిందమ్మ, కనకదుర్గ, వీర కుమారి, ఉపేంద్ర, వీరమ్మ, అంజమ్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి పనుల జాతర ప్రారంభం

మేళ్లచెరువు : చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల కొట్టాన్ని ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, నాయకులు పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీతో మహిళలకు జీవనోపాధి

గరిడేపల్లి : ఉపాధి హామీ పథకంతో మహిళలకు జీవనోపాధి కలుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పథకంలో భాగంగా నిర్మించిన పశువుల కొట్టాలను లబ్ధిదారులు గుండు కలమ్మ, మండవ శాంతల చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎక్కువ రోజులు ఉపాధి హామీ పనులు చేసిన కానుగు పద్మ, ఉత్తమ సేవలు అందించిన మల్టీపర్పస్ వర్కర్ మరియమ్మ, భిక్షంను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏపీఓ సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాలుగౌడ్, డైరెక్టర్ గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, బండా నర్సిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్‌రావు, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ ఆర్.రవినాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని హనుమంతులగూడెంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథకంలో నిర్మించిన పశువుల కొట్టాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సాముల ఆదినారాయణరెడ్డి, బారెడ్డి నరసింహారెడ్డి, ఉపాధి హామీ ఈసీ సందీప్, టీఏ బుంగయ్య, ఎఫ్ఏ సుజాత, కూలీలు పాల్గొన్నారు.

బక్కమంతులగూడెంలో..

మండలంలోని బక్కమంతులగూడెంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పశువుల కొట్టాన్ని ఎంపీడీఓ వెంకటాచారి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారమ్మ, టీఏ మల్సూర్, ఎఫ్ఏ వెంకటమ్మ, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో పశువుల కొట్టాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పథకాలను వినియోగించుకోవాలి

కోదాడరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీడీఓ ఇస్సాక్‌హుస్సేన్ అన్నారు. మండలంలోని ఉపాధి హామీ నిధులు రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన నాటుకోళ్ల షెడ్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఏపీఓ రానియా, ఇర్ల సీతరాంరెడ్డి, మందలపు శేషు, గద్దల వెంకటేశ్వర్లు, పాలకి సురేష్, చౌడం హనుమంతరావు, నంబూరి సూర్యం, లక్ష్మణ్‌రావు, బెంజిమెన్, శరభేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు సన్మానం

నేరేడుచర్ల : ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులను సమర్థంగా నిర్వహించిన ఉపాధి హామీ కూలీ పేరబోయిన శ్రీనుతో పాటు పలువురిని గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరిసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నాయకులు పారేపల్లి సత్యనారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, ముక్కంటి, సురేష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మోతె : పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మోతె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పశువుల కొట్టాలను మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్, ఎంపీడీఓ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఓ అరుణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : దోరకుంటలో నాటుకోళ్ల షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, నాయకులు

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని స్త్రీ శక్తి కార్యాలయం ఆవరణలో శుక్రవారం పనుల జాతర--025 కార్యక్రమాన్ని ఎంపీడీఓ మల్సూర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన రీచార్జ్ మోటారును ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా అధికారులు పనుల జాతరను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి నాయక్, స్థానిక పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో..

కోదాడరూరల్ : మండలంలోని గణపవరంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించుకున్న మూడు పశువుల కొట్టాలను పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో దివ్యాంగుడు ఆదినారాయణను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి జీవిత, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, జాబిశెట్టి ప్రసాద్, ఇర్ల నారపరెడ్డి, పాపిశెట్టి సత్యం, బండి చిన్న కోటయ్య, శ్రీధర్‌రెడ్డి, నరసింహారావు, నాగేశ్వరరావు, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా శుక్రవారం ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, ఏపీఓ నిర్మల, టీఏలు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు స్కూల్‌లో ఈనెల 25, 26 తేదీల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సైదానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీన అండర్ -14 అండర్- 17 బాలురకు, 26వ తేదీన అండర్- 14, అండర్ -17 బాలికలకు ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

29, 30 తేదీల్లో స్కూల్ గేమ్స్

చిలుకూరు : మండల కేంద్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ గురవయ్య తెలిపారు. శుక్రవారం చిలుకూరులో పీఈటీలతో స్కూల్ గేమ్స్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 29వ తేదీన బాలురు, 30న బాలికలకు అండర్ -14, 17 ఆటల పోటీలు ఉన్నట్లు తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీ, పీఈటీలు సీతారాంరెడ్డి, బ్రహ్మారెడ్డి, రేణుక, ప్రకాశ్, రాములు, శోభన్ బాబు, లెనిన్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో అన్నదానం

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో కోదాడకు చెందిన న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం కేఎల్ఎన్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానుం నిర్వహించారు. పుట్టా వెంకటేష్, ఎరగాని నాగేషు, శ్రీనివాస్, లక్ష్మణ్, జానీపాషా, శివ, రవి, మనోజ్, మౌలానా ఉన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

హుజూర్‌నగర్ : బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీజేపీ నాయకులు హైదరాబాద్ వెళ్లకుండా స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ నాయకులు డి.రామరాజు, ఇంటి రవి, గుండా గోపి, కె.నాగరాజు, పి.నరసింహారావు, రంగనాథ్, రామారావు, కె.సాయి ఉన్నారు.

పాలకవీడు : సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు రమావత్ నరినాయక్, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, లాజరు, మంగ్తానాయక్, లక్ష్మణ్‌నాయక్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

చిలుకూరు : సచివాలయం ముట్టడికి వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పారెల్లి మహేష్, కొండా శ్రీను, నాయకులు రామినేని నరసింహవర్మ, వన్నాపురం సతీష్, కొడారు రాము, వీరాచారి, ఎల్లయ్యగౌడ్, మహేష్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రజాసమస్యల పరిష్కారానికి, మార్వాడీ గో బ్యాక్ బంద్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేపట్టిన సచివాలయం ముట్టడికి వెళ్లకుండా శుక్రవారం స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, నాయకులు బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కాలం నాగయ్య, జూలూరి అశోక్, తాళ్లూరి రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : అరెస్టయిన బీజేపీ నాయకులు

మఠంపల్లి : రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న మండలంలోని బీజేపీ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటశివ, నాయకులు సత్యావతి, కోటేశ్వరరావు, కొండలు, సైదా, బాలు, శివాజీ, గోపాల్, అమరయ్య, వీరారెడ్డి, వీరయ్య, రంగానాయక్, దుండిగాల ఎల్లయ్య, బాలునాయక్, బద్రి, తదితరులు ఉన్నారు.

మునగాల : హైదరాబాద్‌కు వెళ్లకుండా బీజేపీ నాయకులు, కార్యకర్తలను మునగాల పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా నాయకులు భద్రంరాజు కృష్ణప్రసాద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మైలార్‌శెట్టి నాగేశ్వరరావు, పనస రమేష్, వీరబాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మండవ చినసైదులు, రెడ్డిపల్లి సైదులు, గోపి ఉన్నారు.